# KRISHNAVENI

AS

SATHI

in

# DAKSHAYAGNA

(TELUGU)



| | | |
|---|---|---|
| గగ్గయ్య | ... | దక్ష |
| కృష్ణవేణి | ... | సతి |
| రామకృష్ణశాస్త్రి | ... | నారద |
| సదాశివరావు | ... | శివ |
| పద్మనాభం | ... | బ్రహ్మ |
| రమణరావు | ... | విష్ణు |
| ఆదిశేషయ్య | ... | చంద్ర |
| కుంపట్ల | ... | విసూన |
| కంచి నరసింహారావు | ... | ప్రసూన |
| సీతారామయ్య | ... | దుందుభి |
| పుల్లయ్య | ... | దుర్మతి |
| బి. జె. రావు | ... | దధీచి |
| లక్ష్మయ్యచౌదరీ | ... | వీరభద్ర |
| కృత్తివెంటి సుబ్బరావు | ... | భృగు |
| రామారావు | ... | శిష్య |
| వి. కోటీశ్వర రావు | ... | నంది |

స్త్రీలు

| | | |
|---|---|---|
| రాజరత్నం | ... | ప్రసూతి |
| వరలక్ష్మి | ... | కుముదిని |
| సామ్రాజ్యం | ... | సరస్వతి |
| గోపికాదేవి | ... | లక్ష్మి |
| కమలాదేవి | .. | రోహిణి |
| చిన్నసతి | ... | బేబీ కమల— |

తదితరులు

జి. పి. యస్. సంగీతరావు—బి. బలరామయ్య—యన్. కోటీశ్వర రెడ్డి—యస్. నాగేశ్వరరావు—వీరప్పాచారీ—యల్. వి. సుబ్బారావు—యం. శ్యామల—బి. దమయంతి—కె. యస్. ప్రకాష్—ఏ. కాంతం—యమ్. అక్కమ్మ—వి. పుష్పం—సి. సుందరమణి— మున్నగు వారలు.

దర్శకులు

Sobhanachala Pictures, Ltd.,

Present

# DAKSHAYAGNA

(Synopsis)

King Daksha was the son of the Creator Brahma. He was the father of several daughters of whom twenty seven were married to the God of Moon, generally known to us as 27 stars on the horizon. Of them all, the Moon was enamoured more of Rohini. Tormented by jealousy, the other sisters complained to Daksha of their misfortune. This infuriated Daksha and consequently he cursed his son-in-law that he should lose his celestial light and become an ugly creature. The Moon sought the mercy of Lord Siva who granted him light from his omnipotent and omniscient divinity. This was the first and foremost cause of Daksha looking down upon the Lord as his bitter enemy.

King Daksha had another daughter by name Sati. She was from birth devoted to Lord Shiva. It was her cherished ambition to marry Lord Shiva. Could Daksha tolerate this? Her path was beset with difficulties. Daksha scorned her in her prayers. But her devotion was unshakable. At last Daksha arranged the Swayamva of his daughter SATI and invited all Devata except Lord Shiva. Not only that, Daksh wanted to put the Lord to shame, and made statue of the Lord and placed it at the gat showing that his place was at the gate. Eve one watched with deep-seated curiosity how th Swayamvara would end and whom Sati wou marry. Sati had only one aim. Unmixed w emotion and to the amazement of all, she g landed the statue of Lord Shiva.

It was a miracle of miracles. The Lord mad his appearance and carried away Sati. Brande by defeat and fired by wrath Daksha stoppe Siva Pujas, harassed Siva Bhaktas and prohibite yagas. The result was that 'Panchabootha stopped functioning, and there prevailed a grea famine and the whole humanity was subjecte to suffering. Representations were made to th Lord Shiva. Now his day of reckoning has come Prompted by Narada, King Daksha begar performing a great Yaga to establish peace and tanquillity. He neither invited the Lord nor his beloved daughter to the same.

Sati sought the permission of the Lord to permit her to attend the Yaga performed by her father. The Lord advised her that it was not desirable to attend the same in the absence of an invitation. But the daughter's love towards a father is different, and at last she was permitted.

Daksha showered abuses on Sati and Lord, in that great gathering. She tried to persuade him by appeal but it was not effective. She could not bear the insult and she ended her life in the flames of Yoga.

Lord Shiva received the shock. By his order there came into being a great warrior, Veerabhadra. He was an incornation of terror. Within a moment's notice he started on his mission of revenge. What next?

**See it on th silver screen.**

★

శోభనాచల పిక్చర్సువారి

# దక్షయజ్ఞము

## కథా సంగ్రహము

బ్రహ్మపుత్త్రుడైన దక్షుడుతన శక్తిప్రభావముచే చతుర్దశ భువనములమీదను ప్రజాపతిత్వాధికారమును సంపాదించి పరిపాలించుచుండెను. కొంతకాలమున కతడు అధిక గర్వోన్మాదుడై, నైజధర్మసూత్రముల సంస్కరింప బుద్ధివొడమి భువనముల లయమునుండి తప్పించి అనశ్వర మొనర్ప సంకల్పించెను. అట్టితరి లయకారకుడైన శంకరునిపై ప్రజాపతికి ద్వేషము జనించి ప్రబలుచుండెను. దక్షప్రజాపతికి అనేకమంది పుత్రికలు కలరు. వారిలో యిరువదియేడు పుత్రికలను చంద్రునకిచ్చి వివాహము గావించెను. వారే అశ్వని, భరణీ, మొదలగు యిరువదియేడు నక్షత్రములను. ఈ తారాగణము కొంతకాలము చంద్రునితో సౌఖ్యమున నుండిరి. కాని శశాంకుడు రోహిణీలోలుడై, తక్కిన సతుల నిరాదరించెను. అంత దక్షపుత్రికలు తమ తండ్రివద్దకు బోయి తమ భర్త గావించుచున్న అక్రమమును తెలుపుకొనిరి. దక్షుడు, చంద్రునిపై పంతగించి అతని కళలుబాసి వికృతరూపము నొందుగాక యని శాపమిచ్చెను. తత్ఫలితముగ చంద్రుడు తన కళలబాసి వికృతరూపమునొందెను. ఎట్లైనను శాపవిముక్తి నొందెవలెనను తలంపున చంద్రుడు, మహేశ్వరుని శరణు వేడెను. అంత ఆర్తత్రాణపరాయణుండైన శంకరుడు శీతాంశుని కరుణించి నెలకొక పక్షము వృద్ధిచంద్రుడుగను, మరియొకపక్షము క్షీణచంద్రుడుగను యుండునట్లు అభయమిచ్చెను. ఈ కారణముననే భూలోకమునకు పౌర్ణమీ అమావాస్యలును, శుక్ల, కృష్ణపక్షములున్ను కలిగెను. శంకరుడు తారేశునికి అభయిమొసంగిన విధానమును దక్షప్రజాపతి నారదుని మూలమున విని అధిక కోపోద్దీపితుడై శంకరునిపై కక్షవహించి, అతని నామమునే విశ్వమునుండి అంతరింపజేసెదనని శపధగావించి తన భటవర్గమునకు శివభక్తుల బంధించునట్లు ఆజ్ఞల నొసంగెను.

అధికారమును వడసిన దక్షసైనికులు భజనల భంగపరచియు, శివపురాణ కాలక్షేపముల పాడొనరించియు, భక్తుల బంధించియు శివనామమును విస్మరింప జేయుచుండిరి. అట్లు బంధింపబడిన వారలలో కుముదిని. ప్రసూన. విసూనలను మిత్రత్రయముకలరు, కుముదిని అనాధబాలిక. ప్రసూన విసూనులు ఆమె మిత్రులేగాక ఆమె యందు అనురాగ బద్ధులు. దక్షభటులచే బంధింపబడిన తన మిత్రులను రక్షింపవలెనను తలంపుతో కుముదిని వారిని వెన్నంటి దక్షపురి దక్షపుత్రియైన సతీదేవి చెలిమిని సంపాదించుకొని, తన మిత్రుల కారాగారమునుండి తప్పించుటకు ప్రయత్నించుచుండెను.

దక్షుని పుత్రియైన సతి, శివునియందే తన మానసమును అగ్నమొన

రించి, అతడే తన జీవితేశ్వరుడని నమ్మియున్నది. ఎట్లైనను సతిమత
మాన్ప దక్షుడు సంకల్పించెను. కాని సతి సంకల్పము అచంచలము.
నాలుగు భువనముల తన అరచేత బట్టి ప్రజాపతిత్వాధికారమును
చున్న దక్షునకు తన పుత్రికయొక్క మనస్సును శివునినుండి విరక్తి
టకు సాధ్యముకాకపోయెను. యోచనానిమగ్నుడైయున్న దక్షునిచెంత
నారదమునీంద్రు డరుదెంచెను. త్రికాలవేద్యుడైన నారదుడు దక్షుని
కాల మాసన్నమగుట తెలుసుకొని హితోక్తులుగ సతీస్వయంవర
సేయించిన సతి శివుని మరచిపోవునని వచించెను. అంత స్వయం
సన్నాహములు జరిగెను. సతీదేవి హృదయమున ఆరాటము ప్రబల
స్వయంవరమునకు శివునికితప్ప తక్కిన వారందరికిని ఆహ్వానము
బడెను. సతి తనతల్లిదండ్రుల బ్రతిమాలుకొనెను. కాళ్లబడివేడెను. ఏడ్చె
కాని దక్షుడు స్థిరసంకల్పుడు. దక్షునిభార్య ప్రసూతి భర్త ఆజ్ఞానుబద్ధురా
సతీదేవి వేరుమార్గముగానక విచారసముద్రమున తేలియాడుచుండె
అట్టితరి ఆమె మిత్రురాలయిన కుముదిని సతీదేవిని దాసి తన మిత్రుల
కైలాసవాసునకు ఆహ్వానము పంపెదనని ఆలోచనచెప్పి కారాగారమును
యుక్తిచే తన మిత్రుల విడుదలగావించి కైలాసమునకు రాయబార మంపె

అట్లు రాయభార నిమగ్నులైన ప్రసూనవిసూనులు కైలాసమున
బయలువెడలిరి. కాని కైలాసప్రయాణ మెంతటివారికి అసాధ్యమను సం
తిని తెలిసికొనలేక పుట్టలు నదులుపట్టుకొని ప్రాకులాడుచుండిరి. స్వయం
వర దినము సమీపించెను. సతీదేవి ధైర్యము సడలిపోవుచుండెను.

ప్రసూనవిసూనలు కైలాసము జేరుటకు మార్గమునుగానక త
దిల్లుచుండ నారదమునీంద్రుడు వారికి తటస్థపడెను. అంతవారు అతని
పైబడి కైలాసమునకు మార్గమును తెలిసి కైలాసముచేరిరి. కైలా
ములో అనేక కష్టములుపడి చివరకు కైలాసవాసునిసందర్శనము బడసిరి.

సతీదేవి అలంకరింపబడి స్వయంవర మండపమునకు గొనిపో
బడెను. శివుడుతప్ప తక్కిన వారందరును వచ్చియుండిరి. సతీదేవి దీన
వదనయై నిలిచెను. దక్షప్రజాపతి కోపోద్దీపితుడై ఆ వచ్చినవారిలో
ఎవరినైన వరింప కట్టడిజేసెను.

ప్రసూన విసూనులను మీ కోరిక యేమని శంకరుడు ప్రశ్నింప
మా కేమియు కోరికలేదని తాము వచ్చిన సంగతిని మరచిపోయి యేమియు
చెప్పరైరి. శివుని పరాభవించుటకై శివుని విగ్రహము నొకదానిని
చేయించి ప్రజాపతి స్వయంవర మండపమున నిలిపెను. ఆ విగ్రహమును
గాంచిన సతి తనచేతనున్న పూమాలను ఆ విగ్రహముయొక్క గళమున
వైచెను. అంత శివుడు ప్రత్యక్షమై సతీదేవిని తీసుకొని అంబరవీధినిబట్టెను.

దక్షప్రజాపతి శివుని దౌష్ట్యమునకు కినిసి తన శూలమును శివునిపై
విసరెను. దానిని గమనించి శంకరుడు తన త్రిశూలమును విడిచెను.
త్రిశూలము దక్షశూలమును విరిచివైచెను.

సతీశివుల రాగానుబంధమే జగముల ప్రేమానుబంధమై కొంత
కాలముగడచెను. కాని దక్షునికిమాత్రము శివునిపై పగవీడలేదు. ఒకా

నొక సమయమున భృగుమహాఋషి ఒక మహాయాగమును సంకల్పించి
సకలదేవతలను ఆహ్వానించెను. ఆ యాగసమయమున దేవత లెల్లరు
దక్షునకు ప్రణుతులిడిరిగాని శివదేవుడుమట్టుకు మిన్నకుండెను. దక్షప్రజా
పతి ఋషులనందర రావించి యెవరును యజ్ఞములకు శంకరుని పిలువ
రాదనియు, హవిర్భాగము లివ్వరాదనియు లయకారకుడగుటచే శంకరుడు
పూజార్హుడుకాడనియు తెలిపి శంకరుని బహిష్కరింప ఆజ్ఞయిడెను.

ఆదిదేవుడైన శంకరుని ఆహ్వానింపకయే ఎవ్వరును యజ్ఞముం
చేయుటకు సాహసింపకుండిరి. తత్ఫలితముగ పంచభూతములును అసం
తృప్తినిజెంది స్తంభించెను. అంత సృష్టియంతయు క్షామపీడితమయ్యెను.

అట్లు సృష్టియందలి అనంతకోటి జీవరాసులు నశించుచుండుట
గమనించిన నారదమునీంద్రుడు స్థితికారుడైన మహావిష్ణువును దర్శించి
లోకముల దుస్థితిని విన్నవించెను. కాని మహావిష్ణువు అది అంతయు
విశ్వేశ్వరుని చిద్విలాసమేకాని వేరుకాదని మిన్నకుండెను. అంత ఆ
త్రిలోకసంచారి కైలాసమునకేగి పురాణదంపతులైన సతీపరమేశ్వరుల
దర్శించి లోకముల గతి తెలిపెను. అందులకు పరమేశ్వరుడు యీ విశ్వ
నిలయమును తప్పింప ప్రజాపతికి తప్ప యితరులకు సాధ్యముకాదని
వచించెను. నారదుడంత దక్షపురికేగి దక్షునిగాంచి విశ్వశ్రేయమునకై
ఒక మహాయజ్ఞమునుగావించి క్రమగమన రహితములైన పంచభూతముల
వశపరచుకొమ్మని హిత వొసంగెను. నారదుని ఆదేశానుసారము దక్ష
ప్రజాపతి ఒక మహాయాగమును చేయ సంకల్పించెను.

దక్షయజ్ఞమునకు దేవలోకమంతయు విమానములపై వెడలుచుండిరి.
సతీదేవి కైలాసగిరినుండి అంబరవీధినిబోవు దేవతల గాంచుచుండెను.
ఆ సమయమునకు నారదమునీంద్రుడు కైలాసమునకు వచ్చి సతీదేవిని
దర్శించెను. సతీదేవి నారదుని మూలమున తన తండ్రి ఒక మహాయాగ
మును చేయుచున్నాడని తెలిసికొని యా సంతోషవార్తను తన నాధునికి
తెలుప పరుగెత్తెను,

ఆ సమయమునకు పరమేశ్వరుడు సమాధియందుండెను, కాల
యాపనకు నోర్వలేక సతీదేవి తన మందిరము జొచ్చి ప్రయాణ సన్నాహ
ములు గావించుకొని పరమేశ్వరునివద్దకు తిరిగి పరుగెత్తి తన సంతోష
కారణమును ప్రయాణవిషయమును తెలిపెను.

పరమేశ్వరుడు, దక్షయజ్ఞమునుగాంచ తాను పోవుటకుగాని, సతీ
దేవి చనుటకుగాని సమ్మతింపలేదు.

దక్షపుత్రికలందరును తండ్రినిజేరి శివుని రప్పింపకున్న తమతో
బుట్టువైన సతినైన రావింపవలసినదని తండ్రిని వేడుకొనిరి. కాని దక్ష
ప్రజాపతి శివునిగాని శివసతినిగాని రప్పించుటకు యిష్టపడలేదు.

సతీదేవి తన నాధుని పెవిధముల ప్రార్థించెను. బ్రతిమాలు
కొనెను. పుట్టినింట శుభకార్యములు జరుగుచుండ చూడవలెనని స్త్రీజనము
యెంత యారాటపడుచుందురో అట్టి ఆరాటముతో మానవకాంతవోలె శివ
సతి తన భర్త హితోపదేశమును గ్రహింపజాలక యేడ్చెను. మాతృహృద

యముకన్న విశాలమైనదియు, మాతృప్రేమకంటె మిన్నయైనదియు
జగతిని యేదిగలదు ? తన తక్కిన పుత్రికలును, అల్లుండ్రును వచ్చిన
తృప్తిజెందక దక్షపతియైన ప్రసూతి నిజనాధుని జేరి యెన్నియో విధము
శివున కాహ్వానమంప వేడుకొనెను. చివరకు తన పుత్రికనైన రప్పిం
వలసినదిగా విలపించెను. కాని దక్షుడు పట్టుదలతో తన ధర్మపత్ని ప్ర
వును సైతము త్రోసివైచెను.

సతీదేవి యెంత యేడ్చినను శివదేవుడు సమ్మతింపక స్త్రీలు ముష్క
చిత్తలని సతీదేవిపై కోపగించెను. అందులకు ఆ పరాశక్తికి కోపమువ
స్త్రీ నిజశక్తిని-గ్రహింపక భగవంతుడు సహితము తూలనాడుట యా య
తన శక్తి స్వరూపముల ప్రత్యక్షీకరించెను. అంత ఆదిదేవుడు సతీదేవి
కినుకనువీడి పుట్టినింటికిబోవ ననుజ్ఞయిడి నందీశ్వరుని రక్షకునిగాబంపె

దక్షయాగమునకు దేవముని గణమును, అష్టదిక్పాలురను, బ్రహ్మ
విష్ణువులును చేరుకొనిరి. దక్షప్రజాపతి యాగము ప్రారంభింపబోవు
శివపక్షపాతియైన దధీచి మహాఋషి లేచి యాగకర్తయైన శివదేవుడు లే
యాగము సఫలీకృతము కానేరదనియు, శివదేవుని రావింపవలసినదని
దక్షునికి హిత వొసంగెను. కాని రోగికి పథ్యము రుచించనట్లు అధికా
గర్వోన్మత్తుడైన ప్రజాపతికి దధీచి హితపు రుచింపదయ్యెను. బ్రహ్మ
విష్ణువులు సైతము శివదేవుని రావింపవలసినదనియు, అతడు లేకుం
యాగమును గావించుట హితముకాదనియు నుడివిరి. కాని ప్రజాప
గర్వాంధుడై తనకురానున్న చేటును తిలకింపక బ్రహ్మవిష్ణువుల సైతము
ధిక్కరించి యాగమును గావింప సిద్ధపడెను. ఆ సమయమునకే శివస
తన అనుచరులతో యాగమండపము ప్రవేశించి తనతల్లి కౌగిటజిక్కెను.
శివసతినిగాంచి దక్షుడు కోపోద్దీపితుడయ్యెను. పిలువని పేరంటమునకే
వచ్చితివని ఆమెను పరాభవింప సాహసించెను. అచ్చట గల వారెల్లరును
శివసతిని పరాభవించుట త్రినేత్రుని నేత్రాగ్నికి పాల్పడుటని యెంతయో
హిత మొసంగిరి కాని దక్షుడు బధిరుడై పరమశివుని, పరమేశ్వరిని
తూలనాడి యాగమండపమునుండి సతీదేవిని గెంటుటకు తలపడెను.

పతి యెంతచెప్పినను వినక పుట్టినింట కార్యమును చూడవలెనని
యుప్పొంగివచ్చిన సతీదేవికి సంతసము సడలిపోయి పరాభవాగ్ని ప్రజ్వ
లింపసాగెను. కైలాసమునకు తిరిగిపోవుటకు ఆమెను కాళ్లాడలేదు.
అచ్చటనే యోగాగ్నిని కల్పించుకొని శివసతి ప్రాణములు బాసెను.

యోగసమాధియందున్న పరమశివుని సతీదేవి మరణదృశ్యము
దృగ్గోచరమయ్యెను. అంత నాతడు ప్రళయకాలరుద్రుడై, వీరభద్రుని
సృష్టించెను. వీరభద్రుడు ప్రమథగణమును భూతగణమును దీసుకొని
దక్షపురికి బయలుదేరెను. కాలరుద్రుడైయున్న పరమేశ్వరుడు ప్రళయ
తాండవమును గావించుచు దక్షపురిజేరి సతీదేవి కళేబరముడాసి ఆ కళేబర
మును తన భుజమున వైచుకొని భీకరనృత్యమును గావింపుచు వెడలి
పోయెను. వీరభద్రుడు, యజ్ఞమును ధ్వంసము చేయుటయేగాక దురితపూరి
తుడైన దక్షుని వధించి జగములకు కుశలమును జేకూర్చెను.

★

## చంద్రుడు—రోహిణి

ఆహా జగమంతా ప్రేమా—ప్రేమా—ప్రేమా
ఆనందముగ శశిధరకళల
పులకాంకితమౌ ఘనమోహనలీల హా ॥ ఆ ॥
చం : జీవనలోక మోహిని నీవే
ప్రేమజీవమయ జ్యోత్స్నవు నీవే
మోహన జీవాకారీ
రో : ప్రేమకుసుమ మయమాల
ప్రేమమయ నిగళమాల
చం : ప్రేమసుధామయి దేవీ
రో : ప్రేమసుధామయ దేవా
ప్రేమకళాధిపతీ ॥ ఆహా జ ॥

## నారదుడు

మాధవ మాధవ దేవా దేవా
మంగళాలయ శ్రీ దేవా ॥
సాధకఫలదా దేవా, సఫల శ్రీ దేవా ॥ మా ॥
మందసుస్మిత—ఆనందా
మందర ముఖారవిందా
వందిత ఆశ్రితబృందా । నతజనానందా
ఇందిరా—హృదయారవిందా
ఇందువదనా గోవిందా
వందితపదసునందా । వంద్య సానందా ॥ మా ॥
ప్రాణము వెడలిన బంధువులేరును
పంచకురారనుకొండీ
పరమేశ్వరునే కొలవండీ ॥ మా ॥

## ప్రసూతి—చిన్నసతి, పెద్దసతి

ప్ర : వేదవేద్య దయగనుమా । దయగనుమా । దయగనుమా ॥ వే ॥
విమలసుమంబులు గొనుమా । జయ । ॥ వే ॥
పాపినైన భక్తునైన । తాపందణచి తరించే ప్రభువా ॥ వే ॥
చిన్నసతి : కనగా, ముదమౌ యీ సుమముల నీదు
పదారవిందములు పూజసలుపనా ॥ క ॥
పెద్దసతి : కనగా ముదమౌ యీ సుమములనీదు
గళంబునందలరు మాలసలుపనా ॥ క ॥
ప్రియమారవినుక భజియింతుసదా
భవపాపహరా । మహేశా ॥ క ॥
దేవా రావా శీఘ్రముగా
దీననైన నను బ్రోవ
ప్రేమరూపుడవు కావా
నీమదిక తలపవా । నెంతను గొనగా ॥ క ॥

### కుముదిని—ప్రసూనవిసూనులు

ప్ర : మనసేలేదాయె మాపై
శివశంకర్ । శివశంకర్
వి : నేలరాలి పడగజేతు
మటుమంత్రం చేతనిన్ను
కు : మంత్రమేల తంత్రమేల । మాయతపమేల
హాహా మాయతపమేల । హాహా మాయతపమేల
ప్ర : దేవి నను దరియరావా । ప్రేమమిఠాయి
వి : ప్రేమరాదటే
ప్ర : జాలిలేదటే
కు : ఊహూ.
ఈడుజోడులేని ప్రేమ వృధకాదా
యికఁ వలపు తలపు వీడిసరిగ దారినిపొండి ॥
ప్ర ॥ వి ॥ శంకర । శంకర । శివశివ శంకర
శంకర । శంకర । శివశివ శంకర
శంకర । శంకర । శివశివ శంకర
శంకర । శంకర । శివశివ శంకర
శివశివ శంకర । శివశివ శంకర
శివశివ శంకర । శివశివ శంకర
శివశివ శంకర । శివశివ శంకరా ॥

### కుముదిని—సైనికులు

నవమధు సుమశోభా
మనోహర మాహా
కోయిలపాడే పాడే ॥ నవ ॥
కోయిలపాడే కూకూ
సే1 : హాయి హాయిమను కోయిలగీతి
సే2 : మదిలోగిపెను మోహనగీతి
కు : మధురసుధాగీతి హాయ్
కోరికలూరె నిరాశమదిదూరె
నా మనసేమో మారే ॥ న ॥

### సతి—చెలియలు

పూచినపూలు । వాసిఁదేలూ
ఆచరింతు శివపూజ
ఆచరింతు శివపూజ
అందరు : దేవదేవుడౌ । దేవుని సేవా
అమరులకైనా అందని త్రోవా
సతి : హారతులిచ్చీ । అర్పనచేసీ
యీశంకరు నామమె యిందు జపింతు ॥ పూ ॥

### శిష్యుడు

అంతా శివమయమేరా—మూఢా ॥ అం ॥
అంతము శివుడే నిండెనురా
అండము శివుడే । పిండము శివుడే ॥ అం ॥
అండపిండ బ్రహ్మాండము శివుడే
నీలో—నాలో । నిఖిల ప్రాణులలో
నిలిచి వెల్గునది శివుడేరా
శివుడు లేనిదే । జీవమె లేదురా
జీవనజ్యోతియు । శివుడేరా.

### కుముదిని—సతి

స : జగదీశుని ప్రేమమాలా
వవ్యసుమశీ శోభనమాలా—యీశుని ప్రేమమాలా ॥ జ ॥
ప్రేమసుపూజా మాలా....మాలా....మాల
దేవదివ్యగళ మాల
ఆశాప్రసూన మాల
నీదుమనో దైవాంకిత మాలా
కు : జన్మవిముక్తి సుందర మాల
ప్రేమ మనోహరు మాలా—మాల....మాల
కు : + సప్రణవాధిపునీ మాలా.... ॥ జ ॥

### సతి

పూజింతు నా నిన్ను భూషింతునా ॥ పూ ॥
ఆశాప్రసూనముల హారంబుగా గ్రుచ్చి
నీదు గళమునవైచి । నెమ్మదిని భక్తితో ॥ పూ ॥
ప్రణతింతు నా దేవ । వినుతింతునా
హృదయ వీణెనుమీటి । మధురగీతిని బాడి
ఆనంద సుబాష్పముల । ఆత్మార్పణముచేసి
కైలాసమే చేరనా—నానాథ—కైవల్యమే
పొందనా—నానాథ ॥ పూ ॥

### సతి

అకటా—ఇదియా ఫలంబు తుదకు
ఆర్తి తీరే—దారిలేదా
కనగా తండ్రియె క్రౌర్యముబూనె
ఘనుడగు నా నాథుఁ వీడగనాడె
యీశా । కృపగొని రావా ॥ అకటా ॥

### నారదుడు

ప్రభులీలా విలాసమహా
తరమే పొగడగవదేమో ॥ ప్ర ॥
మోదఖేదములేలా
వెల్గు నీ దశలవేలా

జీవనమరణ సంబంధము దేలా
బ్రతుకుక్షణికమగు టేలా
యీ యనంతమౌ విలాసము ॥ ప్ర
తెలియజాల రెవరైనా
చిత్రమయంబె కదా జీవంబే
మమత గొలుపునదౌరా ॥ ప్ర

నారదుడు

జయజయదేవ హరే—హరే ప్రభూ
శ్రితకమల— కుచమండలయే ధృతకుండలయే ॥ జ ॥
కలితలలితవనమాలా హే
దినమణిమండల మండనా హే ॥ జ ॥
భవఖండనా హే ।
మునిజనమానసహంసా హే ॥ జ ॥

నారదుడు

నిటలనయన నటరాజా తేజా
చటులభువన పరితోషా । పోషా
నతభక్తమనో—మందిరవాసా ॥ నిట ॥
ఘోరపాపకులనాశా । యీశా
దేవమునీ మనస్తాపతుషారా
దివ్య మంగళాకారా దీరా ॥ ని ॥

నారదుడు

ప్రశాంత మయమౌ—నేడీ జగతీ
సౌఖ్యమగుగా—జీవకోటి
మంగళ కరుణీ—నాట్యకేళీ
లోలతను గను ప్రమోదసుగతీ ॥ ప్ర ॥

సతి

రావే సఖియా । వినవే సఖియా
జన్మధన్యము కాదే—నేడే గనన్
చెలీ । చెలీ ! పరాకే నీకు
రత్నహారమేదే—రమ్యభూషణ లేవే ॥ రా ॥
తండ్రి యాగమును గాంచన్
నాదుమదిలో వేడ్కజనించెన్
సోలెమనమే హాళీ హాళీ
శోభమారె । అంగ అంగమె
శృంగారమాయె । ఆనందమాయె
హోయి హోయి రావే రావే ॥

దక్షుడు

ఈ మూఢ మతంబేలా
పగతు శివు ప్రశంస తగునా
దెసలుమాలిన దిసమొలవానిన్
దురాత్ము నికన్, మది తలచుటదేల
విడుము జడునివేడ జడలధారి అలభస్మధారి
ఎటుపూజ్యుడౌ తిరుగు ప్రేతభూమిలో
తిన నశనము నెమకును ॥ ఈ ॥
శివనామమె రూపుమాపగా
శపధము చేతున్ లయ కారుడగు
శివునే పరిమార్తునునే
జగములు తరింపగన్
అశాంతము లుల్లసిల్లగన్
కర్మధర్మ నిరతిని చరింతు ॥ ఈ ॥

నారదుడు

చ ॥ క్రతువులకెల్ల నీవ యధి । కారివి గావున దక్షరాజు తత్
క్రతువులు మానుపించె అది । కారణమై అనివారణంబుగా
క్షితిపయి క్షామ మేర్పడియె । క్షేమము గల్గునె నీ కటాక్షసం
గతి కెడయైన వేళ అడు । గన్ వలెనే యిటు లీ వెఱుంగవే ॥

మ ॥ తలిదండ్రుల్ తమ ఆడుబిడ్డలను వాత్సల్యంబునన్ బెంచి పూ
వులౌ పుట్టంబులౌ, మంచిమేల్మి నగలౌ । భూరి ప్రభా భాసితో
జ్వల రత్నంబులౌ ముద్దు ముద్దుగ ఘటింపన్ జూతురేకాని, చం
చలులై యీవిధి లేనిపోని కలతన్ । సాగింతురే నొంతురే ॥

సతి

సీ ॥ ఐశ్వర్యముల నెల్ల ఆత్మభక్తుల కిచ్చి
తాను బూడిదయింత । దాల్చుమేటి
సామ్రాజ్యములు భృత్య । సంతతి కర్పించి
ఒదిగి యొల్కులపొంత । నుండు వేల్పు
పట్టు శాలువులతో । భటకోటి నలరించి
పులి చర్మమును గట్టి । మెలగు జెట్టి
అడిగినవారల । కమృతంబు దయచేసి
విషముగైకొని చన్న । వీరదాత

తే ॥ గీ ॥ ఆశ్రితాన్వయత్రాణ పా । రాయణుండు
బహుళ కళ్యాణ గుణశీల । భాసురుండు
తండ్రి యా చరాచర జగ । త్ప్రభుడుగాక
పూజనీయుడు మఱివేఱె । పుడమి గలడె.

సతి

గీ ॥ ఉల్లము నీపయిన్ నిలిచి । యున్నది కానకయుండవీవు నీ
రెల్లరు యీ స్వయంవరపు । పెల్లకు యిడ్చుక పోవుచున్న వా
రొల్లని నన్ను నిక్కతన । నూరక పైబడనున్న పాతకం ।
బల్లన బాపవే ఖలభ । యంకర సంశ్రిత లోకశంకరా ॥

దక్షుడు

తగునె, ఔరా, మారు పలుకాడ నేలనే
నాదు పత్నివౌ, యిటు నీవె
శతృపక్షపాతి, వౌదువె ॥ త ॥
దక్షపుత్రి సతి
దక్ష శత్రునే
కోర నోర్వగా నౌనె
నాదు వైరితో, వియ్యమంద,
నిటుకోరనౌనె యిదిమేలె,
తలపకు భిక్షువున్
వానిన్ ద్రుంతున్.

దక్షుడు

సీ॥ దినదిన మూరూర । తిరపె మెత్తినగాని ।
ఇంటిపట్టున కూటి । కిరవులేదు
ఒలుకులలో నుండ । వలెగాని తలదాచు
కొనబోవ దోసెడు । కొంపలేదు
మురికిపట్టిన పాత । ముతుక తోలేగాని
విలువకెక్కిన మంచి । వలువలేదు
పుఱ్ఱెలో తినుచు పా । ముల దాల్చునే! వీని
కులగోత్రముల మాట । తెలుపగోల

గీ॥ అధిక తామసు డెపుడు ది । గంబరుండు
కచ్చెలకుజొచ్చి కొంపలు । గాల్చు ఖలుడు
నిండు మగతనముండి లే । కుండువాడు
వీని గొడవ నెంచిన చెప్ప । రానివాడు,

—: సతి :—

*

డి. బి. చవాన్ ... ఫొటోగ్రఫీ
యం. బి. వాల్కే ... సౌండ్
హెచ్. శాంతారాం ... ఆర్టు
మోతీబాబు ... సంగీతము
కె. బి. కుండల్ ... లేబొరేటరీ
జి. వెంకటరత్నం నాయుడు ... ప్రొడక్షన్ మేనేజరు
జి. రామకృష్ణ రావు ... డిస్ట్రిబ్యూషన్ మేనేజరు

★ ★ ★

బి. టి. నరసింహాచారి ... కవి

**Produced and Processed at**

## Sobhanachala Pictures, Ltd.


త్వరలో వచ్చుచున్నది!

శోభనాచల పిక్చర్సువారి

బ్రహ్మాండమగు పౌరాణిక చిత్రరాజము

# భక్తప్రహ్లాద



త్వరలో వచ్చుచున్నది

శోభనాచల పిక్చర్సువారి బ్రహ్మాండమగు పౌరాణిక చి

# భక్తప్రహ్లాద

Ramaraya Printing Works, T'nagar, Madras.